TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 44 బుధవారం, మార్చి 11, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా

# తీర్చిదిద్దాలి

**హైదరాబాద్, మార్చి 10:** రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. (మంగళవారం) వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు.'తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలి. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే



జరగాలి' అని భట్టి విక్రమార్క వెల్లడించారు. 'ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి. కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభుత్వం ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై చర్యలు తీసుకుంటుంది.డ్రగ్స్ మహమ్మారి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ దుష్ప్రభావాలపై కళారూపాల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసు.. సుప్రీంకోర్టులో

## ప్రభాకర్ రావుకు ఊరట



**న్యూఢిల్లీ, మార్చి 10:** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టులోరట లభించింది. ప్రభాకర్ రావుకు షరతులతో కూడిన రెగ్యులర్ బెయిల్‌ను సుప్రీంకోర్టు మంజూరు చేసింది. ప్రభాకర్ రావుకు గతంలో ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను రెగ్యులర్ బెయిల్‌గా జస్టిస్ నాగరత్న ధర్మసనం మార్చింది. కేసు దర్యాప్తుకు సంపూర్ణంగా సహకరించాలని నిందితుడు ప్రభాకర్ రావుకు ఉన్నతన్యాయస్థానం ఆదేశించింది.అలాగే, పాస్‌పోర్టును ట్రయల్ కోర్టులో సరెండర్ చేయాలని.. సాక్షులను, ఆధారాలను ప్రభావితం చేయొద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. రూ.35 వేల పూచీకత్తు, ఇద్దరు వ్యక్తుల షూరిటీతో ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇప్పటి వరకు ప్రభాకర్ రావు మధ్యంతర బెయిల్‌లోనే కొనసాగుతున్నారు. మధ్యంతర బెయిల్‌లోనే ఆయనను పది రోజుల పాటు సిట్ విచారించిన విషయం తెలిసిందే.

## తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం.



**రాబాద్, మార్చి 10:** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. వచ్చే రెండు రోజులు అధిక ఉష్ణోగ్రతలు నమోదవ్వనున్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది. పగటి వేళ 33 డిగ్రీల నుంచి 40 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు యటకువెళ్లడానికీయపడుతున్నారు. నగరాలు, పట్టణాల్లో వేడి గాలులు కూడా ప్రజలను తీవ్రంగా ఇబ్బందిపెడుతున్నాయి. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. బయటకు వెళ్లాల్సి వస్తే తగినంత నీరు తాగడం, తలపై టోపీ లేదా వస్త్రం ఉపయోగించడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

### పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం

## భారతీయులపై పడనీయవద్దు

**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియా ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులకు మంగళవారం కీలక సూచనలు చేశారు. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు, సరఫరాలపై పడే ప్రభావం నుంచి భారతీయులకు రక్షణ కల్పించాలని ఆదేశించారు. ఇందుకోసం కేంద్ర మంత్రులు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేసినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లు దాడులు చేసినప్పటి నుంచి పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీని వల్ల అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు భారీగా పెరుగుతున్నాయి. అంతేకాదు భారతదేశంలో ఎల్?పీజీ సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తుల కొరత ఏర్పడవచ్చనే ఆందోళనలు చెలరేగుతున్నాయి. ఎందుకంటే, భారతదేశం తన ముడిచమురు, సహజ వాయువు అవసరాల కోసం దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. అందుకే పెరిగిన ధరల భారం సామాన్య ప్రజలపై పడకుండా ప్రధాని మోదీ తగు చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. పెట్రోలియం ఉత్పత్తులు, వంట గ్యాస్ కొరత లేకుండా చూడాలని ఆయన మంత్రులకు దిశానిర్దేశం చేశారని చెప్పాయి.మంత్రులతో మోదీ భేటీమంగళవారం ప్రధాని మోదీ, విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్, చమురు శాకామంత్రి హర్దీప్ సింగ్ పూరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖామంత్రి పీయూశ్? గోయల్‌లతో భేటీ అయ్యారు. ప్రస్తుతం దేశంలోని ఇంధన నిల్వల పరిస్థితిపై సుదీర్ఘంగా చర్చించారు.నిజానికి భారతదేశంలో తన ఇంధన అవసరాల కోసం పశ్చిమాసియా దేశాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. అయితే, ప్రస్తుతం ఇతర దేశాల నుంచి కూడా



చమురు దిగుమతులు చేసుకుంటోంది. ముఖ్యంగా అమెరికా, రష్యా, వెనెజువెలా, ఆస్ట్రేలియా సహా ఇతర ఓషియానిక్? దేశాల నుంచి ముడి చమురును సేకరిస్తోందని సమాచారం.వంట గ్యాస్?కు అధిక ప్రాధాన్యత మరోవైపు కేంద్ర ప్రభుత్వం, దేశంలో ఎల్?పీజీ, సీఎన్?జీ, పైప్?డ్? వంట గ్యాస్? సరఫరాలకు ఎలాంటి ఇబ్బంది ఏర్పడకుండా, సహజ వాయువు కేటాయింపుల క్రమాన్ని మార్చింది. గృహ అవసరాలకు, రవాణా రంగాలకు నిరంతరాయంగా సరఫరాలు చేసేందుకు వీలుగా ఎల్?పీజీ ఉత్పత్తి, సీఎన్?జీ, పైప్?డ్? వంట గ్యాస్?కు మిగిలిన అన్ని రంగాల కంటే అధిక ప్రధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్? యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో మన దేశ? గ్యాస్ సరఫరా 30 శాతం మేర తగ్గింది. ఈ నేపథ్యంలోనే చమురు మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

### జర్రైతులపై కేసులు నమోదు చేస్తే

## తీవ్ర పరిణామాలు



**హైదరాబాద్, మార్చి 10:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. (మంగళవారం) కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు.కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు.రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. రంగనాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుంచి ఎల్‌ఎం 4, ఎల్‌ఎం 6 ద్వారా కాలువ పనులను పూర్తి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## గోదావరి పుష్కరాలపై

### తెలంగాణ సర్కార్ ఫోకస్



**హైదరాబాద్, మార్చి 10:**గోదావరి నదీ పుష్కరాల కోసం తెలంగాణ ప్రభుత్వం కసరత్తులు ముమ్మరం చేస్తోంది. వచ్చే ఏడాది జూన్ 26వ తేదీన ప్రారంభమై జూలై 7వ తేదీతో ముగియనున్న గోదావరి పుష్కరాల కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు కాగా.. తాజాగా హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రుల సమావేశం జరిగింది. కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్న మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.మరీ ముఖ్యంగా గోదావరి నదిపై ఉన్న పుష్కర ఘాట్లను అభివృద్ధి చేయడం.. పుష్కర ఘాట్లకు వెళ్లే రోడ్లు వేయడం, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ.. ముందుగానే ప్రణాళికలు తయరు చేసుకోవాల్సిన అవసరాన్ని మంత్రులు ప్రస్తావించారు. గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. మంత్రులతో చర్చించి గోదావరి నది ప్రాంత సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు ఛైర్మన్‌గా కేబినెట్ సబ్ కమిటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారని తెలిపారు.

### మూసీ పేరుతో మూటల

## వేటకు వ్యతిరేకం

**హైదరాబాద్, మార్చి 10:** అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల అమలుకు చట్టబద్ధత కల్పించాలని అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు ప్రవేశపెడతామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ఈ బడ్జెట్ ద్వారా ఎంత కేటాయించారో బహిర్గతమవు తుందన్నారు. ఈ బడ్జెట్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి 60 శాతం సమయం అయిపోతుందని తెలిపారు. మంగళవారం గండిపేటలో బీఆర్ఎస్ కేడర్‌తో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్



మాట్లాడుతూ.. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎలా ప్రశ్నించాలో తాము విశ్లేషణ చేసుకున్నామన్నారు.అలాగే అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలపై సైతం చర్చించామని పేర్కొన్నారు. ఇక ప్రభుత్వం చేసే అంకెల గారడీలపై కూడా విశ్లేషించామని తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అసెంబ్లీ కమిటీలు ఏమీ లేవని ఆయన వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అసెంబ్లీ నడపాలని లేదని చెప్పారు. అందుకే తూతూ మంత్రంగా ఈ అసెంబ్లీ సమావేశాలను నడుపుతుందంటూ కేటీఆర్ మండిపడ్డారు.ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో మొదట క్యాబినెట్ సమావేశంలోనే చట్టబద్ధత కలిపిస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిందన్నారు. కానీ ఇచ్చిన హామీలకు చట్టబద్ధత ఏమైందంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై అసెంబ్లీలో నిలదీస్తామన్నారు. ప్రభుత్వంలోని అవినీతి తిమింగలాలను వదిలిపెట్టబోమని కుండబద్దలు కొట్టారు. తిమింగలాల అవినీతిపై అసెంబ్లీలో ప్రస్తావిస్తామన్నారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని.. కానీ ఆ పేరుతో మూటల వేటకే తాము వ్యతిరేకమని కేటీఆర్ మండిపడ్డారు.

### సీఎం చంద్రబాబు అధ్యక్షతన 59వ సీఆర్డీఏ

## అథారిటీ సమావేశం

**అమరావతి, మార్చి 10:** సచివాలయంలో 59వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం ముగిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, జీవోఎంల నిర్ణయాలు, సచివాలయం, హెచ్‌ఓడీ భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఈపీసీ పద్ధతిలో తెలుగు కల్చరల్ సెంటర్




ఏర్పాటు చేయడంపై సమీక్ష జరిగింది. అలాగే రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంపై కూడా వివరంగా చర్చించారువివిధ సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు పట్టణాభివృద్ధి, సీఆర్డీఏ, ఏపీడీసీఎల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఇదే సచివాలయంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో గనుల శాఖపై సమీక్ష సమావేశం ప్రారంభమైంది. ఈ సమీక్షకు మంత్రి కొల్లు రవీంద్ర, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సింగరేణి విశ్రాంతి ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది సమావేశానికి కాదర్ల ప్రకాష్ చారి

**హనుమకొండ జిల్లా మార్చి 10 న్యూస్**
అధ్యక్షత వహించారు. జ్యా.=.వీ.ా 25 లక్షలు ఇవ్వాలని మరియు మినిమం పెన్షన్ రూపాయలు 15000 (డిఏ తో కూడిన) ఇవ్వాలని కోల్ ఇండియా ను డిమాండ్ చేశారు.30 మార్చి 2026 రోజున ఢిల్లీలో జరుగుతున్న ధర్నాను విజయవంతము చేయాలని పెన్షనర్లను విజ్ఞప్తి చేశారు. సి.హెచ్.మాధవరావు, వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ బొగ్గు పెన్షనర్లు అందరూ సమిష్టిగా ఢిల్లీ దా ధర్నాకు మద్దతు పలకాలని కోరారు . చిదరాల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గ్రాట్యూటీ 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .విశ్రాంతి అధికారుల వలె, మన విశ్రాంతి కార్మికులు మరియు ఉద్యోగులు ఐకమత్యంగా ఉండి సింగరేణి ఏరియాలో ఉన్న వాళ్ళమంతా జే.ఏ.సీ.గా ఏర్పడి జ్యా.=.వీ.ా 25 లక్షలు మరియు గ్రాట్యూటీ 20 లక్షలుగా చెల్లించాలని కోల్ ఇండియాను డిమాండ్ చేశారు.

ఈ సమావేశానికి సీనియర్ సిటిజన్స్ పోరం తరపున దేవా చారి, మరియు పి వీ ఎస్ రావు, హాజరై సీనియర్ సిటిజన్స్ యొక్క హక్కుల గురించి , రక్షణ గురించి వివరించారు.



మరియు ప్రభుత్వం నుంచి వస్తున్న రాయితీలను ఉపయోగించుకోవాలని సలహా ఇచ్చారు.

# పాల్వంచ పట్టణం 38వ డివిజన్ ను అందంగా తీర్చిదిద్దుతా... కార్పొరేటర్ బత్తుల మధుచంద్

**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ ఆధ్వర్యంలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 10.03.2026 ఐదవ రోజున పలు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.డివిజన్ పరిధిలో కాలువలలో పూడికతీత పనులు చేపట్టి,కాలువల్లో తేలియాడే ఘన వ్యర్థాలు చేరకుండా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది.బహిరంగ ప్రదేశాలు,ప్రధాన రహదారులు మరియు కాలనీలలో పారిశుధ్య డ్రైవ్ నిర్వహించి పరిస రాలను శుభ్రపరచడం జరిగింది.ప్రజలకు పరిశు భ్రమైన వాతావరణం కల్పించడం మరియు డివిజ న్‌ను శుభ్రంగా ఉంచడం లక్ష్యంగా 38 డివిజన్ 99 డేస్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని కార్పొరేటర్ బత్తుల మధుచంద్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,ఆవుల జాన్సన్ రెడ్డి,రాగాల రాంకోటేశ్వర రెడ్డి,తుంగపాటి లక్ష్మి నారాయణ,పురాణం సాయి కుమార్ శర్మ, డివిజన్ ప్రజలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్ 2025 కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం




**హనుమకొండ జిల్లా మార్చి 10 న్యూస్** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్ 2025 కు వ్యతిరేకంగా ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు విద్యుత్ భవన్ నక్కలగుట్ట యందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో 1104 కంపెనీ జనరల్ సెక్రెటరీ రమణ, 327 కంపెనీ ప్రెసిడెంట్ పాకాల మహేందర్, దీజ అసోసియేషన్ నాయకులు నీలారపు రాజేందర్, ఎస్టీ అసోసియేషన్ కంపెనీ సెక్రటరీ అజ్మీర శ్రీరామ్ నాయక్, తారాచంద్ , లక్ష్మణ్ నాయక్, ఏస్సీ ఎస్టీ అసోసియేషన్ కంపెనీ జనరల్ సెక్రెటరీ కుమారస్వామి మరియు విద్యుత్ ఉద్యోగులు అందరూ పాల్గొనడం జరిగింది..

# వంగపహాడ్ ప్రభుత్వ పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో డి.ఎస్.పి నర్సింగరావు సీఐ చేరాలు, కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, ఎస్సై రవికుమార్







రెండోవ డివిజన్ వంగపాహడ్ ప్రభుత్వ పాఠశాలలో హసన్పర్తి పోలీస్ వారి ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన ర్యాలీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఈగల్ ఫోర్స్ డి.ఎస్.పి నర్సింగరావు, హసన్పర్తి సీఐ చేరాలు, ఎస్సై రవికుమార్, రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, విద్యార్థులు యువకులకు డ్రగ్స్ కు బానిసలు కాకుండా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువత విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని డ్రగ్స్ ని పూర్తిగా నిర్మూలించాలని తెలిపరు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు యువకులు మెడికల్ డిపార్ట్మెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్ మరియు గ్రామ పుర ప్రముఖులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు, ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన ఈగల్ ఫోర్స్ డిఎస్పి మరియు హసన్పర్తి పోలీసులకు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు

# పాత పాల్వంచలో అపరిష్కృతంగా వున్న రోడ్డు నిర్మాణానికి పూనిక

**- 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ..**



**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**పాత పాల్వంచ 46వ డివిజన్ పరిధిలోని యాటా గోపయ్య బజార్ లో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా వున్న రోడ్డు నిర్మాణానికి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి శ్రీకారం చుట్టారు. మంగళవారం ఆ ప్రాంతంలోని పట్నంశెట్టి వీరభద్రయ్య ఇంటి వెనుక గల గల్లిని జెసిబి తో రోడ్డు వెడల్పు చేసి,రోడ్డుపై వున్న చెట్లను తొలగించారు. విమలాదేవి చర్యల పట్ల ఆ ప్రాంత వాసులు హర్షాతిరేకాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, వార్డు ఆఫీసర్ వరుణ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, నాయకులు యాకుబ్,లోగాని రామారావు, సయ్యద్ వాజిర్, బూసి శ్రీనివాసరావు, తిరుమలరావు, యాటా అరుణ, చిన్న పండు,యాటా నాని తదితరులు పాల్గొన్నారు.


# భారతీయ సంస్కృతిలో వివిధ మతాలు, కులాలు, జాతులు తమదైన కోణంలో ఆధ్యాత్మికతను అభివృద్ధి చేసుకున్నాయి.






ఈ ఆధ్యాత్మిక సంపదను భారతీ యులు ఒక అపూర్వ వరంగా భావిస్తారు. అలాంటి మహనీయులలో బంజారా సమాజంలో అవతరించిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విశిష్ట స్థానాన్ని సంపా దించారు.బంజారాల కుల ఆరాధ్య దైవంగా నిలిచిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు కులదైవం మేరమ్మ యాడి (జగదాంబ మాత) విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం 09-03-2026న కోకపేట శివారులోని కొల్లాపూర్, ఇంద్రారెడ్డి నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో అతిథిగా నాకు ఆహ్వానం పలికిన కమిటీ సభ్యులకు అభినందనలు.ఆర్థిక, సామాజిక మరియు భాషా పరమైన గుర్తింపు లేకపోయినప్పటికీ, తమ సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఆధ్యాత్మిక వారసత్వాన్ని కొనసాగించాలనే సంకల్పంతో బంజారా తండాలలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాలను ప్రతిష్ఠించుకుంటున్నారు అయితే నిత్యం ధూపదీప నైవేద్యాలు సమర్పిస్తూ సేవలు అందించే బంజారా సంత్ సాధువులకు రాష్ట్ర ప్రభుత్వం భృతి (ఆర్థిక సహాయం) కల్పించాక జన్మది నం, వర్ధంతి వంటి ప్రత్యేక సందర్భాలలో మాత్రమే ఆధ్యాత్మిక సంప్రదాయాలను కొనసాగుంపుకు బంజారా సంత్ సాధువుల ను పూజారులుగా నియమించాలని వినమ్రంగా కోరుతున్నాను.

# తిరువూరు మూక్ ప్రజా గళం న్యూస్ కార్యాలయంలో - జై భీమ్ సేవాదళం(భారత్) ఆధ్వర్యంలో ఘనముగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.11** తిరువూరు ముక్ ప్రజా గళం కార్యాలయంలో జై భీమ్ సేవాదళం(భారత్)ఆధ్వర్యంలో ఘనముగా సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జై భీమ్ సేవాదళం(భారత్)మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కే.భ్రమరాంబ ఈ సందర్భంగా మూక్ ప్రజా గళం న్యూస్ ఛానల్ చైర్మన్ - సామాజిక వేత మెహర్ బాబా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831-1897 ఆధునిక భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా మరియు కవయిత్రిగా ఆమె భర్త జ్యోతి రావు పూలే తో కలిసి భారతదేశంలో ముఖ్యముగా అట్టడుగు వర్గాల మహిళల విద్య మరియు అభ్యున్నత కోసం పోరాడారని.ఈ సందర్భంగా ఆమెను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు పత్తిపాటి మల్లయ్య,తెలుగుదేశం పార్టీ నాయకులు కొమ్మ బాబురావు,అర్జున్ రావు పాల్గొన్నారు.

# మామిళ్ళ చెరువు కింద ఉన్న పొలాలకు సాగునీరు అందించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన

**జమలారెడ్డి నేతృత్వంలో రామచంద్రపురం రైతులు!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,మార్చి. 11**
ఎన్టీఆర్ జిల్లా,ఎ.కొండూరుమండలంలోని చీమలపాడు పెద్ద చెరువు నుండి రామచంద్రాపురం మామిళ్ల చెరువుకు తక్షణమే సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని రామచంద్రాపురం గ్రామ రైతులు,నీటి సంఘం ప్రతినిధులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శాను మంగళవారం కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రామచంద్రాపురం నీటి సంఘం అధ్యక్షులు గాదే జమల రెడ్డి నేతృత్వంలో రైతులు కలెక్టర్‌ను కలిసి ప్రస్తుత పరిస్థితిని వివరించారువారు మాట్లాడుతూ,చీమలపాడు పెద్ద చెరువులో తగినంత నీరు ఉన్నప్పటికీ రామచంద్రాపురం మామిళ్ల చెరువుకు నీరు విడుదల చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలు నీటి కొరతతో ఎండిపోతున్నాయని,వెంటనే నీటిని విడుదల చేయకపోతే రైతులకు భారీ నష్టం సంభవించే అవకాశం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారుఈ అంశంపై




స్పందించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా,రైతుల సమస్యను సానుకూలంగా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. చీమలపాడు పెద్ద చెరువు నుండి రామచంద్రాపురం మామిళ్ల చెరువుకు తక్షణమే సాగునీరు చేరేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చిన
సందర్భంగా నీటి సంఘం ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దుందిరాల పాడు గ్రామంలో 150 - క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత



**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ గంపలగూడెం న్యూస్,మార్చి.11** గంపలగూడెం మండలంలోని దుందిరాలపాడు గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 150.క్వింటాళ్ళ ప్రజాపంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యాన్ని మంగళవారం అధికారులు స్వాధీనం చేసుకున్నారుతునికిపాడు గ్రామానికి చెందిన కొమ్మినేని వెంకటేశ్వరరావు గ్రామాల్లో తక్కువ ధరకు వారి వ్యక్తుల నుండి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని ఫారాల్లోని కోళ్లకు మేతగా వినియోగించుకునుటకు పొలంలో నిల్వ చేశారుసమాచారం అందుకున్న తహసీల్దార్ వి.రాజాకుమారి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ జి.అనిల్,పిడిఎస్ డిప్యూటీ తహసీల్దార్ శివ నాగరాజుతో కలిసి అక్రమంగా నిల్వ చేసిన పొలం వద్ద తనిఖీ చేశారు. మొత్తం 300.బస్తాల్లో ఉన్న 150.క్వింటాళ్ళ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లుగా తహసీల్దార్ తెలిపారు. వెంకటేశ్వరరావు పై 6.ఏ/క్రిమినల్ కేసులు నమోదు చేసినట్టు వెల్లడించిన అధికారులు.ఎవరైనా రేషన్ అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించినా,అక్రమ నిల్వలు చేసినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు

# తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు వారి కార్యాలయం నందు ఘనముగా సావిత్రిబాయి పూలే 129.వ వర్ధంతి కార్యక్రమం

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 11**

తిరువూరు శాసనసభ్యులు కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కొలికపూడి శ్రీనివాసరావు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.సావిత్రిబాయి పూలే (1831–1897) ఆధునిక భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా,సంఘ సంస్కర్త మరియు కవయిత్రిగా ఆమె భర్త జ్యోతిబా పూలే తో కలిసి భారతదేశంలో ముఖ్యంగా అట్టడుగు వర్గాల మహిళల విద్య మరియు అభ్యున్నతి కోసం పోరాడారని,1848.లో దేశంలోనే తొలి బాలికల పాఠశాలను ప్రారంభించి, కుల,లింగ వివక్షపై పోరాడిన మార్గదర్శకురాలని గుర్తు చేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు1873,లో భర్త జ్యోతిబా పూలే తో కలిసి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ ట్రూత్ సీకర్స్) స్థాపించారని,వితంతువుల కోసం బాలహత్య ప్రతిబంధక్ గృహ ఏర్పాటు చేశారని వారు చేసిన సేవలు మరువలేనిదని,ఇలాంటి పుణ్య దంపతులను స్మరించుకోవడం





మంచిదని శాసనసభ్యులు కొనియాడారు.కుల,లింగ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారని,విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని భర్త జ్యోతిభా పూలే తో కలిసి 52,పాఠశాలలను స్థాపించారని, ముఖ్యంగా దళిత మరియు మహిళా విద్య కోసం కృషి చేశారు అని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు,పట్టణ పార్టీ కూటమి నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి: జేఏసీ డిమాండ్

**- 8 కి.మీ పరిధిలోని ఉద్యోగులకు 24 శాతం హెచ్ఆర్ఏ అమలు చేయాలి**

**- కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని ఏకగ్రీవ తీర్మానం**

**- కలెక్టరేట్ వద్ద జేఏసీ చైర్మన్ బి. రవి ప్రకాష్ అధ్యక్షతన కీలక సమావేశం**

**మన మహతి న్యూస్ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా మార్చి 10 ప్రతినిధి:** జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ మరియు కార్మిక సంఘాలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) డిమాండ్ చేసింది. మంగళవారం అంతాయిపల్లిలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ వేదికగా జేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు బి. రవి ప్రకాష్ అధ్యక్షతన జిల్లా స్థాయి కీలక సమావేశం నిర్వహించారు.ప్రధాన డిమాండ్లు – తీర్మానాలు: లి



24% హెచ్ఆర్ఏ అమలు: జీహెచ్ఎంసీ పరిధికి సమీపంలోని 8 కిలోమీటర్ల పరిసర ప్రాంతాల్లో విధుల్లో ఉన్న ఉద్యోగులందరికీ 24 శాతం హౌస్ రెంట్ అలవెన్స్ వర్తింపజేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

కారుణ్య నియామకాలు: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టి, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లి కలెక్టర్‌కు వినతి: ఉపాధ్యాయులు, కార్మికుల ఇతర పెండింగ్ సమస్యలపై త్వరలోనే జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించాలని, తద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ కార్యదర్శి బి. భరత్ కుమార్, టీయూటీఎఫ్ అధ్యక్షుడు పి. రాజు, ఎస్టీయూటీఎస్ నేతలు విఠల్, నర్సింలు, పీఆర్‌టీయూటీఎస్ అధ్యక్షుడు రమేశ్వర్ గౌడ్, కార్యదర్శి ఆనంద్, టీఎస్‌యూటీఎఫ్ నేతలు జయసింహా రెడ్డి, మదన్ రెడ్డి, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు కార్తిక్ పాల్గొన్నారు. అలాగే సంఘాల ప్రతినిధులు గోపాల్, ఆర్.ఎం.ఎస్ రెడ్డి, మహేష్, తిరుమల, కుమార్, యాదగిరి తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# జనసేనలో చేరిన గూడెబల్లూరు యువత



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండలం గుడెబల్లూరు గ్రామానికి చెందిన పలువురు యువకులు మంగళవారం జనసేన పార్టీలో చేరారు. మక్తల్ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై వారు పార్టీ కండువా కప్పుకున్నారు. యువత అంతా కలిసి ప్రజా సమస్యలపై పోరాడి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా మణికంఠ గౌడ్ పిలుపునిచ్చారు.

# పదో తరగతి విద్యార్థులకు అండగా 'నక్క కిషోర్ గౌడ్'.. 10/10 సాధిస్తే రూ. 5000 నగదు బహుమతి

**- నాగారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పరీక్షా సామాగ్రి పంపిణీ**

**- విద్యార్థులను ప్రోత్సహించిన మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి**



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం, మార్చి 10 ప్రతినిధి:** పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి, తమ తల్లిదండ్రులకు మరియు నాగారం మున్సిపాలిటీకి గర్వకారణంగా నిలవాలని పలువురు



నాయకులు ఆకాంక్షించారు. మంగళవారం నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు బీజేపీ నాయకులు, దాత నక్క కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచితంగా జామెట్రీ బాక్సులు మరియు పెన్నులను పంపిణీ చేశారు.ప్రధానాంశాలు: పరీక్షా సామాగ్రి పంపిణీ: పరీక్షల సమయంలో విద్యార్థులకు బాసటగా నిలిచేందుకు సుమారు వంద రూపాయల విలువ చేసే జామెట్రీ బాక్స్ మరియు రెండు పెన్నులను ప్రతి విద్యార్థికి అందజేశారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దాత నక్క కిషోర్ గౌడ్ ఈ సందర్భంగా కోరారు. బంపర్ ఆఫర్: ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచేందుకు ఒక కీలక ప్రకటన చేశారు. పదవ తరగతి ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించిన ప్రతి విద్యార్థికి వచ్చే ఆగస్టు 15వ తేదీన 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రోత్సాహక బహుమతిగా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల హర్షం: విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారిని ప్రోత్సహిస్తున్న నాయకుల దాతృత్వాన్ని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది.పాల్గొన్న వారు:ఈ కార్యక్రమంలో నాగారం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీను గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు మరియు బీజేపీ నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పర్యావరణ సందేశంతో సావిత్రిబాయి పూలేకు విశ్వామిత్ర ఘన నివాళి



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటి నివాళులు విశ్వామిత్ర చౌహాన్ సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటి ఘనంగా నివాళు లర్పించారు. పర్యావరణ పరిరక్షణ కోసం 'వాక్ ఫర్ ట్రీస్' భావనతో మొక్కలు నాటుతున్న వరల్డ్ రికార్డ్ గ్రహీతగా ఆయన సేవలు ప్రశంసనీయం.మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను శాలువాలతో సన్మానించి మొక్కలు పంపిణీ చేశారు. ప్రముఖ న్యాయవాది ఉషారాణి మాట్లాడుతూ చిన్న వయసులోనే పర్యావరణ రక్షణకు విశ్వామిత్ర చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకున్నారు. ఆమె దేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళా విద్యా ప్రబోధకురాలు, బాల్యవివాహాలు మరియు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయురాలని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ అధికారి హరీకుమారి, కరిష రత్నా కుమారి, నాగమణి, మాధవి, సరిత పాల్గొన్నారు.

# పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రివర్యులు వాకిటి శ్రీహరి.

**మన మహతి న్యూస్ ప్రతితది.నారాయణపేట, జిల్లాదామరగిద్ద.** జీవితంలో ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలన్నారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి,శ్రీ పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. దామరగిద్ద ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని విజయలక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...మనకు విద్య నేర్పిన గురువులకు ఘనంగా వీడ్కోలు పలికే సంస్కృతీ మనదన్నారు. ప్రతీ ఒక్కరు తల్లిదండ్రులతో సమానంగా గురువులను గౌరవించాలన్నారు. విద్యార్థులను సమాజంలో అత్యున్నత స్థానంలో ఉండేలా తీర్చి దిద్దేది ఒక్క గురువు తోనే సాధ్యమని తెలిపారు. తరగతి గదిలో టీచర్లు పాఠాలు చెప్తున్నప్పుడు శ్రద్ధగా వింటే మీరు ఉత్తమ విద్యార్థులుగా రాణించగలుగుతారని హితబోధ చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ చాలా ముఖ్యమని స్పష్టం చేశారు.మేము ఏదైనా సాధించగల్గుతామన్న సంకల్పం విద్యార్థులకు ఉండాలన్నారు. రాబోయే రోజుల్లో పోటీ ప్రపంచం లో ఎదురయ్యే సవాళ్ళను అధిగమించే శక్తి విద్యార్థులకు రావాలని మంత్రి ఈసందర్భంగా ఉద్ఘాటించారు.సమయం చాలా విలువైందని, ఆ సమయాన్ని మనం ఎంత చక్కగా ఉపయోగించుకుంటే అంత జీవితంలో పైకి ఎదగగలుగుతామని మంత్రి వెల్లడించారు.నేను వ్యవస్థ ను చదివాను కాబట్టే బీద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి




కోసం కృషి చేస్తున్నానని తెలిపారు.ఈ ప్రాంత అభివృద్ధి లో నా భూమిక ఉండాలనే తలంపు తో మక్తల్ –నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. నా ప్రాంతం గురించి చట్ట సభల్లో మాట్లాడి సాధించుకోవాలని అనుకునే వాడినని...ఆ భగవంతుడి దయ తో, మక్తల్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గా, మంత్రి గా ఇప్పుడు ఆ అవకాశం వచ్చిందని మంత్రి వెల్లడించారు. ఎత్తిపోతల పథకంలో భూమి కోల్పోయిన భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఎకరానికి 20 లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకుందని గుర్తు చేశారు.ఈ ప్రాంతశీలో వ్యవసాయానికి ప్రతీ ఎకరాకు నీళ్ళిచ్చే బాధ్యత నేను తీసుకుంటానని మంత్రి తెలియజేశారు.గతంలో ఈ ప్రాంతం నుండి వలసలు పోయి బతికేవారని కానీ ఇప్పుడు ఇక్కడికే బ్రతకడానికి వలసలు వస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు భద్రాచలం ఐటీడీఏ కలెక్టర్ రాహుల్, నారాయణపేట ఆర్ డి ఓ రాంచందర్,డీఈఓ గోవింద రాజులు, దామారగిద్ద సర్పంచ్ కనికి రెడ్డి,ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు చట్టానికి కాదు. మన ప్రాణాల రక్షణ.

## - ట్రాఫిక్ నిబంధనలు పాటించండి
## -- సురక్షిత ప్రయాణం చేయండి.
## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి





**సంగారెడ్డి,మార్చ్ 10,మన మహతి న్యూస్ :** రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి మరియు ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచడానికి సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించి, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచనలు ఇచ్చారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధిస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి తెలిపారు. "ట్రాఫిక్ నిబంధనలు చట్టానికి మాత్రమే కాదు, మన ప్రాణాల రక్షణ కోసం అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణం చేయాలి" అని సూచించారు. ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి, బాధ్యతతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములు కావాలని కోరారు.

# చదువే విద్యార్థి భవితకు పునాది...
## మేయర్ మూడ్ గణేష్




**మన మహతి న్యూస్ కొత్తగూడెం** చదువే విద్యార్థి భవితకు పునాది అని, ప్రతి విద్యార్థి చదువుకుంటేనే తన కాళ్ళ మీద తన నిలబడగలడని, చదువు ద్వారానే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు. పాత కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి బాలమేళా 2.0 కార్యక్రమం ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మన జిల్లాలో మాత్రమే వినూత్నంగా చేపట్టిన బాలమేళా కార్యక్రమం విజయవంతం చేయటం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారుల ప్రశంసిస్తూ జిల్లాలో విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వాగ్దానం చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి మండల స్థాయిలో గెలుపొందిన పిల్లలు జిల్లా స్థాయి బాలమేళాలో పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించినందుకు గాను పిల్లలను అభినందిస్తూ వారికి ప్రోత్సహించిన ఉపాధ్యాయులు కూడా అభినందనీయులని అన్నారు. విద్యార్థిని విద్యార్థులంతా మౌలిక భాష మరియు గణిత అభివృద్ధి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని తమ తరగతికి చెందిన అభ్యసన ప్రక్రియలు అన్నింటిని సక్రమంగా నేర్చుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని పిల్లలను ఆశీర్వదించారు. 11వ డివిజన్ కార్పొరేటర్ పడాల ఆకాంక్ష మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం 1 నుండి 5 తరగతుల వరకు ఖీూచీ లో గెలుపొందిన విద్యార్థులకు మరియు 1 నుండి 9 తరగతుల వరకు గ్రంథాలయ పట్టణంలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ ఎస్ కే సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్ సతీష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి బి. సంపత్ కుమార్, జిల్లా రిసోర్స్ పర్సన్ లు, మండల రిసోర్స్ పర్సన్లు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో స్టేషనరీ కిట్ల పంపిణీ.





**సంగారెడ్డి, మార్చ్10,మన మహతి న్యూస్ :** తన నిరంతర దాతృత్వ కార్యక్రమాలు, సమాజాభివృద్ధికి నిబద్ధతలో భాగంగా, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇటీవల రుద్రారంలోని ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత స్టేషనరీ కిట్లను పంపిణీ చేసింది. గీతం విద్యార్థులు ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల అభ్యాసకుల విద్యా ప్రయాణానికి మద్దతు ఇవ్వడం, విద్యపై వారి ఆసక్తిని ప్రోత్సహించడం లక్ష్యంగా విద్యార్థులు వారికి అవసరమైన స్టేషనరీ సెట్లతో పాటు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఎస్టేట్ అధికారి డీవీఏ మోహన్ మార్గదర్శనం, పర్యవేక్షణలో 2013 నుంచి సంగారెడ్డి జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత స్టేషనరీ కిట్లు, ఇతరత్రా విద్యా సహాయం చేస్తున్నారు. ఈ కిట్లను అందుకున్న పాఠశాల బాలలు ఎంతో ఆనందాన్ని, ఉత్సాహాన్ని వ్యక్తపరుస్తూ, ఫోటోలకు పోజులిచ్చారు. గీతం, అందులోని విద్యార్థులు ప్రదర్శించిన దాతృత్వం, సామాజిక బాధ్యతను ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు అభినందించారు. వీడీసీ కోచ్ పార్థసారథి, ఇతర విద్యార్థి వాలంటీర్లతో కలిసి ఈ పంపిణీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా, తన చుట్టుపక్కల సమాజాలలో విద్యను పెంపొందించడానికి, బాలల మనస్సులను శక్తివంతం చేయడానికి గీతం తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూనే ఉంది.

# ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య లక్ష్మీకాంత్ రెడ్డి

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**



మక్తల్ పట్టణంలోని బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశపు అతిపెద్ద క్రీడా వేడుక ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాలమూరు పార్లమెంటు పరిధిలో నీ మన పార్లమెంటు సభ్యులు డీకే అరుణమ్మ ఆధ్వర్యంలోఅన్ని మండలాలు మరియు నియోజకవర్గ కేంద్రాల్లో పార్లమెంటు స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. క్రికెట్, కబడ్డీ, కోకో, వాలీబాల్, పరుగు పందెం క్రీడలను మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్నామని చెప్పారు. క్రీడాకారులు మరియు యువత ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడాస్ఫూర్తిని చాటాలని కోరుతున్నామని అన్నారు. 16 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల కు ఉన్నవారందరికి పురుషులు మరియు మహిళలకు వేరువేరుగా పోటీలను నిర్వహిస్తున్నమని అన్నారు. మార్చి 9 నుండి 24 వరకు ఞ= కోడ్ (స్కానర్) ద్వారా లేదా ప్రతి మండలంలో ఇన్చార్జి ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఏప్రిల్ 9 నుండి 24 వరకు క్రీడా పోటీలను మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో ,పార్లమెంటు స్థాయిలో నిర్వహిస్తున్నామని అన్నారు. అందరూ కూడా ఈ యొక్క క్రీడా పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కర్ని స్వామి , భూత్పూరు మాజీ సర్పంచ్ హనుమంతు, కనకరాజు, వాకిటి మల్లేష్ మండల అధ్యక్షులు జయానంద రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నల్లే నర్సప్ప, బీజేవైఎం జిల్లా నాయకులు భరత్, మాధ్వార్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మంజు రాజశేఖర్ , విజయ్ కుమార్ కౌన్సిలర్లు పీకే నరసింహ, టప్ప కృష్ణ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి వన్నాడ శ్రీకాంత్ ,పట్టణ ప్రధాన కార్యదర్శులు నరేందర్ టప్ప అశోక్, శివరాములు, ఆంజనేయులుచందాపూర్ రాము, రాకేష్, నాగరాజు ,ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# "నిజం చెప్పే ధైర్యం లేని వ్యక్తులు సమాజానికి పెద్ద ముప్పు."



ప్రశ్న అడిగితే సమాధానం చెప్పలేక తప్పించుకొని తిరిగేవారు నిజాన్ని ఎదుర్కొనే ధైర్యం లేని వారు. తమ తప్పులను ఒప్పుకోవడం రాక, బాధ్యత తీసుకోవడం రాక, అబద్ధాల వెనుక దాక్కొని బ్రతకడం వారి అలవాటుగా మారిపోతుంది. ఇలాంటి వ్యక్తులు తమ బలహీనతను దాచుకోవడానికి ఎన్నో మార్గాలు వెతుకుతారు. కానీ నిజం ఒక రోజు బయటపడకుండా ఉండదు. నిజాన్ని దాచిపెట్టే ప్రయత్నం ఎంత ఎక్కువైతే, వారి వ్యక్తిత్వ పతనం అంత స్పష్టంగా కనిపిస్తుంది. నిజమైన ధైర్యం ఉన్న వ్యక్తి చేసిన పనికి సమాధానం చెబుతాడు. తప్పు జరిగితే దాన్ని ఒప్పుకుంటాడు. అదే నిజమైన ధైర్యం, అదే నిజమైన పౌరుషం. ఆత్మగౌరవం ఉన్న మనిషి ప్రశ్నల నుండి పారిపోడు. కానీ సిగ్గు, బాధ్యత, నైతికత లేని వారు మాత్రం సమాజంలో తిరుగుతూ, మాట తప్పిస్తూ, తమ నీచత్వాన్ని తామే బయటపెడుతుంటారు"చివరికి సమాజం గౌరవించేది అబద్ధం చెప్పేవారిని కాదు -- నిజం కోసం నిలబడే వారినే. నిజం నుండి పారిపోవడం పిరికితనం.
నిజం ముందు నిలబడటమే నిజమైన పౌరుషం."
--డా. పీటర్ నాయక్ లకావత్,(ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్)

# సంగారెడ్డి మున్సిపాలిటీ 23 వ వార్డులో ఘనంగా మహిళా దినోత్సవం.

## ముఖ్య అతిథిగా హాజరైన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.






**సంగారెడ్డి, మార్చ్ 10,మన మహతి న్యూస్ :** కూన గంగమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణం లోని 23 వ వార్డుల్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మలా జగ్గారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు నిర్మలా జగ్గారెడ్డి ని ఘనంగా సన్మానించారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగిన రోజే ఈ సమాజం ఎదుగుతుందని అన్నారు. సమాజం లో ప్రతీ మహిళా తనకంటూ ఒక గుర్తింపు ను కలిగి ఉండాలని, కుటుంబ బాధ్యతలను నిర్వర్తించడం తో పాటు వ్యక్తిగతంగా తన అభిరుచి కి తగ్గట్టు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, యువజన సంఘాల నాయకుడు కూన వేణు, కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వంగపహాడ్ ప్రభుత్వ పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో డి.ఎస్.పి నర్సింగరావు సీఐ చేరాలు, కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, ఎస్సై రవికుమార్






రెండోవ డివిజన్ వంగపాహడ్ ప్రభుత్వ పాఠశాలలో హసన్పర్తి పోలీస్ వారి ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన ర్యాలీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఈగల్ ఫోర్స్ డి.ఎస్.పి నర్సింగరావు, హసన్పర్తి సీఐ చేరాలు, ఎస్సై రవికుమార్, రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, విద్యార్థులు యువకులకు డ్రగ్స్ కు బానిసలు కాకుండా ప్రమదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువత విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని డ్రగ్స్ ని పూర్తిగా నిర్మూలించాలని తెలిపరు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు యువకులు మెడికల్ డిపార్ట్మెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్ మరియు గ్రామ పుర ప్రముఖులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు, ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన ఈగల్ ఫోర్స్ డిఎస్పి మరియు హసన్పర్తి పోలీసులకు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు

# కీసర పరిధిలో లేబర్ రిస్క్యూ ఆపరేషన్ -- నలుగురు కూలీలకు విముక్తి







**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్ కీసర, మార్చి 10:** కీసర ఆర్డీవో ఆదేశాల మేరకు అధికారులు సంయుక్తంగా నిర్వహించిన లేబర్ రిస్క్యూ ఆపరేషన్‌లో నలుగురు కూలీలను గుర్తించి వారిని విముక్తి కల్పించారు. ఎన్జీవో సంస్థ నేషనల్ అడ్వైస్ షోల్డర్ కౌన్సిల్ కీసర ఆర్డీవోకు సమర్పించిన పిటిషన్ ఆధారంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఆదేశాల మేరకు లేబర్, చైల్డ్ వెల్ఫేర్, పోలీస్ మరియు రెవెన్యూ శాఖలకు చెందిన అధికారులు మంగళవారం సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపేట, వనపర్తి జిల్లాలకు చెందిన నలుగురు కూలీలు కాంట్రాక్టర్ ఆధీనంలో పనిచేస్తున్నట్లు గుర్తించారు. అనంతరం వారిని అక్కడి నుంచి విడిపించి స్వధర్ హోమ్ చెంగిచెర్ల కు తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలతో కీసర ఆర్డీవోకు నివేదిక సమర్పించినట్లు అధికారులు వెల్లడించారు. బాండెడ్ లేబర్, చైల్డ్ లేబర్ ద్వారా పనులు చేయిస్తున్న వారిపై చట్టవ౯రమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.

# పార్టీ మార్పు ప్రచారంపై జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు!



**జగిత్యాల, మార్చి 10:** కాంగ్రెస్ సీనియర్ నేత), మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీ మార్పుపై పలు కీలక వ్యాఖ్యలు చేయడంతో జగిత్యాలలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ పార్టీలో కొనసాగడంపై పునరాలోచనలో ఉన్నానని, అవమానాలు ఇంకెంత కాలం భరించాలని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సమయం, సందర్భం వచ్చినపుడు నిర్ణయం తీసుకుంటానని, మంగళవారం జగిత్యాల కేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఇటీవల పార్టీ మారుతున్నారన్న ప్రచారంపై మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఏ అంశమైనా మీకు తెలియకుండా జరగదు, మున్సిపల్ ఎన్నికల ఫలితాల రోజే ఇక్కడ పరిస్థితి గురించి చెప్పాను, భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలా? వద్దా అన్న నిర్ణయం త్వరలో చెబుతా అన్నారు.పార్టీ మార్పుపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. నేను ఏ నిర్ణయం తీసుకున్నా, కార్యకర్తలకు సంప్రదించి మీడియా ద్వారానే వెల్లడిస్తానని అన్నారు. ఇదిలా ఉంటే.. గత కొంత కాలంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ (బీఆర్ఎస్ నుంచి వచ్చినవారు)కు ప్రాధాన్యత ఇవ్వడం, మున్సిపల్ ఎన్నికల పరిణామాలపై జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తనను సంప్రదించారని వార్తలు వచ్చిన నేపథ్యంలో, ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# డ్రగ్స్‌కు అడ్డుకట్టలో డఫోడిల్స్ పాఠశాల ముందడుగు

**- యువతలో చైతన్యం పెరిగితేనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుంది**

**--తెలంగాణ మాదక ద్రవ్యాల నియంత్రణ బ్యూరో) డీఎస్పీ సైదులు కోయ్యాల పిలుపు..!**

**- 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల భద్రత -- డ్రగ్స్‌కు అడ్డుకట్ట" అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**

**డ్రగ్స్‌కు నో చెప్పే ధైర్యం యువతలో ఉండాలి - నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మి రామానంద్**



**నర్సంపేట:** యువత భవిష్యత్తును చీకటిలోకి నెట్టే మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ నర్సంపేటలోని డఫోడిల్స్ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "పిల్లల భద్రత -- డ్రగ్స్‌కు అడ్డుకట్ట" అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి టీజీఎన్ఏబీ డీఎస్పీ సైదులు కోయ్యాల, నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మి రామానంద్, సీఐ ఎం. శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ నరేష్, మున్సిపల్ కమిషనర్ కట భాస్కర్ పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా డీఎస్పీ సైదులు కోయ్యాల మాట్లాడుతూ డ్రగ్స్ ఒక క్షణిక మత్తు మాత్రమే ఇస్తుందని, కానీ జీవితాంతం బాధను మిగులుస్తుందని హెచ్చరించారు. యువతలో చైతన్యం పెరిగితేనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని తెలిపారు.మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మి రామానంద్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రీడలు వంటి సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు.పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూ చిన్న వయసు నుంచే డ్రగ్స్‌పై అవగాహన కల్పించడం అవసరమని, విద్యతో పాటు మానవ విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు పాఠశాలలో నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్, డీన్ ఇందుమతి, ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రీటా, హెచ్ఆర్‌డీ విజయలక్ష్మి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# ఆ సారా తాగితే ఆరోగ్యం.. ప్రభుత్వానికి రూ. లక్ష కోట్ల ఆదాయం ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



**మహబూబ్‌నగర్, మార్చి10:** రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఇప్ప పువ్వు సారా గురించి చర్చిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం జడ్చర్లలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఇప్ప పువ్వు సారాకు 5,000 ఏళ్ల చరిత్ర ఉందని గుర్తు చేశారు. అది పూర్తిగా ఆరోగ్యకరమైన ఆర్గానిక్ అని తెలిపారు. ఇప్ప పువ్వు సారా తయారీ వల్ల రాష్ట్రానికి కోట్ల రూపాయిలలో ఆదాయం వస్తుందని వెల్లడించారు. దీనిని ప్రతిపక్ష పార్టీల వారు సైతం అభినందిస్తారని అన్నారు.గతంలో ఇప్ప పువ్వు సార తాగిన వాళ్లు 115 ఏళ్లు బతికారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం కల్తీ బ్రాండ్ల తాగిన వారు కేవలం 60 ఏళ్ళు మాత్రమే బతుకుతున్నారని చెప్పారు. విదేశాలలో అనేక కల్తీ బ్రాండ్లు ఉన్నాయని.. వాటికి మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్టీ సోదరులు ఆర్థికంగా ఎదగాలంటే ఇప్ప పువ్వు సారాకు ప్రాధాన్యత కల్పించాలని తాను ప్రభుత్వాన్ని కోరతానని అన్నారు. తెలంగాణలో ఇప్ప పువ్వు సారతో రూ. లక్ష కోట్ల రెవెన్యూ వచ్చే విధంగా మార్కెట్ ఎక్స్‌పోర్ట్ కూడా చేయవచ్చని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వివరించారు.మరోవైపు సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో విలేకర్లతో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈసారి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సారా దుకాణాలు ప్రారంభించాలని ప్రభుత్వానికి అసెంబ్లీలో విజ్ఞప్తి చేస్తానన్నారు. ఇప్ప పువ్వు సారా సైంటిఫిక్‌గా ఆరోగ్యానికి హానికరం కాదని పేర్కొన్నారు. ఇటీవల కొన్ని రాష్ట్రాల్లో సైతం సారా దుకాణాలు ప్రారంభించారని గుర్తు చేశారు. అస్సలు తెలంగాణ రాష్టంలో ఎందుకు సారా దుకాణాలు బంద్ చేశారు. దీనిపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో జీరో అవర్‌లో సారా దుకాణాల అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తుతానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.

# వరంగల్, నిజామాబాద్ జిల్లాలకు కేంద్రం తీపి కబురు.. 151 ఈ-బస్‌ల మంజూరు



**వరంగల్:** నిజామాబాద్ జిల్లాల్లోని ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు గుడ్‌న్యూస్. ప్రధానమంత్రి ఈ-బస్ సేవ పథకం కింద తెలంగాణకు ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించారు. వరంగల్‌కు 100, నిజామాబాద్‌కు 51 మొత్తంగా 151 విద్యుత్తు బస్సులు మంజూరు చేసినట్లు కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ సహాయమంత్రి టోకన్ సాహు వెల్లడించారు. సోమవారం రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు బదులిచ్చారు.ప్రధానమంత్రి ఈ-బస్ సేవ పథకం కింద నిధుల కేటాయింపు అనే విషయం ఈ-బస్‌లకు అనుబంధమైన మౌలిక వసతుల అభివృద్ధి కోసం రాష్ట్రస్థాయి స్టీరింగ్ కమిటీ ద్వారా ప్రతిపాదనలపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. అందుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి రాష్ట్రానికి తరలించలేదని చెప్పారు. ఈ బస్‌ల నిర్వహణకు అవసరమైన కాలంలో వరంగల్‌కు 3.52 లక్షల మంది, గోల్కొండకు 47.41 లక్షల మంది, చార్మినార్‌కు 35.85 లక్షల మంది పర్యాటకులు వచ్చినట్లు కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ వెల్లడించారు. సోమవారం లోక్‌సభలో అడిగిన ఓ ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానం ఇచ్చారు. సందర్శకులకు టికెట్ల విక్రయం ద్వారా గత మూడేళ్లలో గోల్కొండ నుంచి రూ.15.30 కోట్లు, చార్మినార్ నుంచి రూ.9.30 కోట్లు, వరంగల్ నుంచి రూ.73.71 లక్షల ఆదాయం వచ్చినట్లుగా వెల్లడించారుకొత్త బస్సులతో తీరనున్న కష్టాలు..కాగా, ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగింది. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసున్నప్పటి నుంచి బస్సులు ఖాళీగా ఉండటం లేదు. మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు రాష్ట్రంలో ఏ మూల నుంచి ఏమూలకైనా ఫ్రీ జర్నీ ఉండటంతో బస్సులు కిటకిటలాడుతున్నాయి. గతంలో హైదరాబాద్ సిటీ బస్సుల్లో మాత్రమే రద్దీ ఉండేది. ప్రస్తుతం జిల్లా బస్సుల్లోనూ రద్దీ పెరిగింది. తాజాగా కేంద్రం ప్రకటించిన బస్సులతో రద్దీ తగ్గే ఛాన్సుంది. దాంతో పాటు ప్రయాణికుల ప్రయాణం మరింత సాఫీగా సాగుతుంది.

# హైదరాబాద్ ఐటీ కారిడార్ పరిధి విస్తరణ.. కొత్తగా మూడు మండలాల్లో మరిన్ని ఐటీ సంస్థలు



**హైదరాబాద్ :** నగరం దేశంలోనే ఐటీ క్యాపిటల్‌గా ఎదుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అత్యాధునిక మౌలిక వసతులు, అనుకూలమైన వ్యాపార వాతావరణం కారణంగా ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలు తమ ప్రధాన కార్యాలయాలను ఇక్కడ నెలకొల్పాయి. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి సంస్థలు హైదరాబాద్ నగరాన్ని తమ కేంద్రంగా ఎంచుకున్నాయి. హైటెక్ సిటీ, గచ్చిబౌలి ప్రాంతాలలో విస్తరించిన ఈ ఐటీ కారిడార్‌లో లక్షలాది మంది సాఫ్ట్‌వేర్ నిపుణులు ఉద్యోగాలు చేస్తున్నారు. నెట్‌ఫ్లిక్స్ వంటి మరికొన్ని అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెట్టేందుకు రెడీ అవుతున్నాయి.ఈ నేపథ్యంలో రాజధాని హైదరాబాద్‌లో ఐటీ కారిడార్ పరిధిని విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించింది. ఇప్పటికే ఉన్న హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్, నానక్‌రాం గూడలతో పాటు రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, గండిపేట మండలాల్లోని ప్రభుత్వ భూముల్లో మరిన్ని ఐటీ సంస్థలు, క్లస్టర్ల ఏర్పాటుకు సిద్ధమైంది. ఈ మేరకు కంపెనీల ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు టీజీఐఐసీ సన్నాహాలు చేస్తోంది. కొద్ది రోజుల క్రితం గచ్చిబౌలి సమీపంలో టీజీఐఐసీ ఆధీనంలోని ప్రభుత్వ భూములను వేలం వేయగా ఎకరా రూ.170 కోట్లకుపైగా అమ్ముడుపోయింది. దీంతో ఐటీ కారిడార్‌ను విస్తరించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. నగర శివారులోని ప్రభుత్వ భూములను సొంతం చేసుకునేందుకు కొందరు అక్రమార్కులు రికార్డులను మార్చేసినట్లు అధికారులు గుర్తించారు. హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న గ్రామాలు, వ్యవ సాయ భూముల్లో 60 శాతం నిజాం నవాబు హయాంలో దాన మిచ్చిన భూములే. నిజాం వారసులు లేకపోవడం, భూములకు సంబంధించిన వివరాలను రెవెన్యూ అధికారులు పక్కాగా క్రమ పద్ధతిలో రూపొందించడంతో వీటిలో 90 శాతం ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంది. ఆయా భూములను సొంతం చేసుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. నిజాం వారసుల నుంచి దానం పొందామని, వారు జీపీఏ ఇచ్చారంటూ నకిలీ పత్రాలు సృష్టించి కోర్టులను ఆశ్రయిస్తున్నారు.శేరిలింగంపల్లి మండల ంలోని 3 గ్రామాల్లో 180 ఎకరాల ప్రభుత్వ భూములపై ప్రస్తు తం వివాదాలు కొనసాగుతున్నాయి. గండిపేట మండలంలోని 4 గ్రామాల్లో దాదాపు 200 ఎకరాల భూములపై ప్రైవేటు వ్యక్తులు వివాదాలు సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ భూములు, చెరువులను అక్రమార్కుల నుంచి రక్షించేందుకు అధికారులు డిజిటల్ సర్వేలు చేయిస్త్?న్నారు. త్వరలోనే ఆ భూములను స్వాధీనం చేసుకొని ఆయా ప్రాంతాల్లో ఐటీని విస్తరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పోలీస్ స్టేషన్‌లో ఉద్రిక్తత.. లాఠీచార్జితో పలువురికి గాయాలు



**సంగారెడ్డి, మార్చి 10:** పోలీస్ స్టేషన్‌లోనే ఇరు వర్గాలు బాహాబాహీకి దిగిన ఘటన మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో జరిగింది. ఇరు కుటుంబాల వారు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. కొంతకాలంగా దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. దాంతో గత కొంత కాలంగా భార్య భర్త లు విడివిడిగా నివసిస్తున్నారు. తన భర్త కొడుతున్నారంటూ భార్య జ్యోతి తుప్రాన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తన భార్యను ఇంటికి పంపాలంటూ జ్యోతి భర్త ఉదయ కిరణ్ ఘర్షణకు దిగారు. దీంతో ఇరు కుటుంబాల మధ్య మాటా మాటా పెరిగి.. ఘర్షణకు దారి తీసింది.తూప్రాన్ మండలం అల్లాపురానికి చెందిన జ్యోతికి, చేగుంట మండలం రాంపూర్‌కు చెందిన ఉదయ్ కిరణ్‌లకు గతం లోనే వివాహమైంది. నాటి నుంచి ఈ దంపతుల మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు తలెత్తాయి. దాంతో పలుమార్లు పెద్దలు పంచాయతీ పెట్టి.. దంపతులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు.మంగళవారం భార్యాభర్తలకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. దీంతో వీరితో పాటు ఇరు కుటుంబాలకు చెందిన పెద్దలు సైతం పోలీస్ స్టేషన్‌కు తరలి వచ్చారు. ఆ క్రమంలో పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఇరు వర్గాల మధ్య మాటా మాటా పెరిగింది. దీంతో ఇరువర్గాలు ఘర్షణకు దిగాయి. వారిలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న పలువురికి ఏం జరు గుతుందో తొలుత అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి లాఠీ చార్జ్ చేశారు. వర్గాలపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం వారిని అక్కడి నుంచి పంపేశారు.

# హైదరాబాద్ హోటల్స్ క్లోజ్.. క్లారిటీ ఇచ్చిన తెలంగాణ హోటల్స్ అసోసియేషన్



**హైదరాబాద్:** అంతర్జాతీయంగా ఇరాన్, ఇజ్రాయెల్ మరియు అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధ పరిస్థితులు ఇప్పుడు సామాన్యుడి వంటగదిపై, ముఖ్యంగా హోటల్ పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. యుద్ధం కారణంగా గ్యాస్ సరఫరాకు ఆటంకం ఏర్పడటంతో దేశంలోని ప్రధాన నగరాల్లో గ్యాస్ కొరత మొదలైంది. ఇప్పటికే బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో హోటల్స్ మూతపడగా, విశాఖపట్నంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో హోటల్స్ బంద్ అవుతాయా అనే అంశంపై తెలంగాణ హోటల్స్ అసోసియేషన్ స్పష్టత ఇచ్చింది.తెలంగాణ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని హోటళ్లు, రెస్టారెంట్లకు గ్యాస్ సరఫరా నిలిచిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా కమర్షియల్ గ్యాస్ ధరలు పెరగడమే కాకుండా, ఇప్పుడు అసలు గ్యాస్ దొరకడమే కష్టంగా మారిందని ఆయన తెలిపారు. గ్యాస్ సరఫరాపై ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని, డిస్ట్రిబ్యూటర్లు కూడా గ్యాస్ ఇవ్వడం కష్టమని చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు.మనిషికి ఊపిరి ఎంత ముఖ్యమో, హోటల్ నిర్వహణకు గ్యాస్ అంత ముఖ్యమని వెంకట్ రెడ్డి అన్నారు. గ్యాస్ సరఫరా లేకపోతే ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలు రోడ్డున పడతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ప్రస్తుతానికి హైదరాబాద్‌లో హోటల్స్ బంద్ చేయడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర, ప్రభుత్వాలు వెంటనే స్పందించి గ్యాస్ కొరత తీర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వేతనాలు చెల్లించాలని ఆశా కార్యకర్తలు ధర్నా




**భూదాన్ పోచంపల్లి, మార్చి 10 :** గత రెండు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆశా కార్యకర్తలు మంగళవారం భూదాన్ పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆశా కార్యకర్తల సమావేశానికి హాజరు కాకుండా బహిష్కరించారు. గత ప్రభుత్వ హయాంలో 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించే వారిని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఆశలకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఆశాలకు వేతనాలు చెల్లించకపోతే విధులను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, పి హెచ్ సి అధ్యక్షురాలు కె.చందన, నాయకులు రాధిక, అలివేలు, సైదమ్మ, కవిత, శారద, జ్యోతి, నవ్య , బాలమణి, చంద్రకళ, అరుణ, నాగమణి, మనోహర, పద్మ పాల్గొన్నారు.

# భూ వివాదాలకు ముగింపు పలికే లక్ష్యంతో భూ రీ సర్వే



**మెదక్, మార్చి 10 :** రైతుల భూ హక్కులను పక్కాగా నమోదు చేసి భూ వివాదాలకు ముగింపు పలికే లక్ష్యంతో భూ రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలో నిర్వహించిన భూభారతి రీ సర్వే అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. సుమారు వందేళ్ల క్రితం నిజాం ప్రభుత్వ కాలంలో 35 నుంచి 40 సంవత్సరాలపాటు శ్రమించి భూముల నక్షాలను రూపొందించారని తెలిపారు. అప్పటి నుంచి కొన్ని గ్రామాల్లో భూ నక్షాలలో సమస్యలు తలెత్తాయని పేర్కొన్నారు. వాటిని పరిశీలించి పరిష్కరించేందుకే భూ రీ సర్వే కార్యక్రమాన్ని శాస్త్రీయంగా అమలు చేస్తున్నామని చెప్పారు.రీ సర్వే ద్వారా ప్రతీ భూ కమతాన్ని ఆన్‌లైన్ డిజిటలైజేషన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులను అందజేస్తామని తెలిపారు. భూమి ప్రతీ రైతుకు ఒక సెంటిమెంట్ అని, భూమి కోసం రైతులు ఎంతగానో కష్టపడుతుంటారని పేర్కొన్నారు. భూ సమస్యలు లేకుండా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో 24 గ్రామాల్లో భూ రీ సర్వేను శాస్త్రీయంగా నిర్వహించి రైతుల భూ హక్కులను పరిరక్షిస్తామని తెలిపారు.రీ సర్వే పూర్తయ్యాక విదేశాల్లో ఉన్న వారు సైతం తమ భూములను ఆన్లైన్ ద్వారా సులభంగా పరిశీలించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, ఏడీ ల్యాండ్ సర్వే కిషన్, డీపీఆర్వో రామచంద్రరాజు, తహసీల్దార్ రజినీ, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్ అనిల్, ఉప సర్పంచ్ ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com